<u>తీర్మానం</u>

ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సంఘం చేపట్టిన సాహస యాత్రలో గురుకుల సంస్థ తెలుగు విద్యార్థులైన కుమారి మాలావత్ పూర్ణ (13 సంవత్సరాలు), సాదనపల్లి ఆనంద్ కుమార్ (17 సంవత్సరాలు) ఇద్దరూ పర్వతారోహణా శిక్షకుడైన శ్రీ బి. శేఖర్ బాబు ఆధ్వర్యంలో ప్రపంచంలోనే అతి ఎత్తైన మరియూ ఎంతో దుస్సాధ్యమైన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడం మన భారతీయులందరికీ, ముఖ్యంగా మన తెలుగు జాతి అంతటికీ ఎంతో గర్వ కారణం. ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ ఈ ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులిద్దరినీ ముక్త కంఠంతో అభినందిస్తోంది.